# బీఆర్ఎస్ పార్టీ గెలుపు తథ్యం..

### ఎన్నికల ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

మల్కాజిగిరి, నవంబర్ 11: బీఆర్ఎస్ పార్టీ గెలుపు తథ్యమని మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మల్కాజిగిరి నియోజక వర్గం ఇన్‌చార్జి , ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. శనివారం మల్కాజిగిరి సర్కిల్‌లో జరిగిన వివిధ సమావేశాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా శంభీపూర్ రాజు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీతోనే ప్రజలకు సంక్షేమమని అన్నారు. సీఎం కేసీఆర్ రాష్ట్రంలోని అన్ని వర్గాల అభివృద్ధికోసం సంక్షేమ పథకాలు అమలు పరుస్తున్నారని అన్నారు. ఇండ్లు లేని వారికి డబుల్ బెడ్‌రూంలు, ఇంటి స్థలం ఉన్న వారికి రూ.3లక్షల ఆర్థిక సహాయం అందజేస్తామని అన్నారు. పేదింట్లో పెండ్లికి కల్యాణ లక్ష్మి-షాదీముబాక్ పథకంలో రూ.2,00,116 ఆర్థిక సహాయం అందజేస్తామని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ మల్కాజిగిరి నియోజక వర్గం అభివృద్ధి కోసం రూ.2వేల కోట్లు కేటాయించడంతో ఆర్‌యూబీలు, మౌలాలి కమాన్ విస్తరణ, వెస్ వెంకటాపురం కల్వర్ట్ విస్తరణ పనులు పూర్తి చేశామని అన్నారు. ప్రజలు ఇక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులను చూసి హర్షిస్తున్నారని అన్నారు. మరోసారి సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ ముఖ్యమంత్రి కావడానికి కారు గుర్తుకు ఓటువేసి అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.



మల్కాజిగిరి సర్కిల్‌లో జరిగిన సమావేశంలో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, నాయకులు

## మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే

### ఎన్నికల ప్రచారంలో మర్రి మమతా రాజశేఖర్‌రెడ్డి



యాప్రాల్ కౌకూర్‌లో ఇంటింటికి మ్యానిఫెస్టోను పంచుతూ ప్రచారం చేస్తున్న మర్రి మమతా రాజశేఖర్‌రెడ్డి

నేరేడ్‌మెట్, నవంబర్ 11: తెలంగాణ రాష్ట్రంలో మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమే ఏర్పాటు అవుతుందని ..ముచ్చటగా మూడోసారి ముఖ్యమంత్రి కేసీఆర్ హ్యాట్రిక్ సాధిస్తారని మల్కాజిగిరి బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి సతీమణి మర్రి మమత రాజశేఖర్‌రెడ్డి అన్నారు. శనివారం యాప్రాల్, కౌకూర్, తదితర ప్రాంతాల్లో ఆయె..బీఆర్ఎస్ మ్యానిఫెస్టోతో ఇంటింటికి వెళ్లి కారుగుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ అమలుచేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరుతున్నారని చెప్పారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజలను చైతన్యం చేయాలని కార్యకర్తలకు, నాయకులకు సూచించారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధిని ప్రతి ఓటరుకు వివరించి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరాలని అన్నారు. 50ఏండ్ల కాంగ్రెస్ పాలనలో కరువు, కాటకాలు, కష్టాలు తప్ప ఏమీ ఒరగలేదన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తరువాత అన్ని వర్గాలకు మంచిరోజులు వచ్చాయని తెలిపారు. కాంగ్రెస్ బీజేపీలు పూటకోమాట చెపుతూ ప్రభుత్వంపై విష ప్రచారం చేస్తున్నాయని , వారి మాటలు నమ్మితే అభివృద్ధి కుంటుపడు తుందన్నారు. సంక్షేమ ప్రభుత్వాన్ని కొనసాగించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి ప్రచారం చేయాలని ఆమె కోరారు.



గౌతంనగర్ ప్రధాన రహదారిపై ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకులు



అల్వాల్ డివిజన్‌లో బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డి

## కారు గుర్తుకు ఓటు వేసి.. అభివృద్ధికి బాటలు వేయండి

### బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి


మల్కాజిగిరి, నవంబర్ 11: ప్రజల సమస్యలు పరిష్కరిస్తామని మల్కాజిగిరి బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శనివారం వినాయక్‌నగర్, మచ్చబొల్లారం, వెంకటాపురం, గౌతంనగర్, అల్వాల్ డివిజన్‌లలో ఆయన పాదయాత్రచేస్తూ.. ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇంటింటికి ప్రచారానికి మంచి స్పందన ఉందని, రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టనున్నారని అన్నారు. మ్యానిఫెస్టోలోని అన్ని హామీలను అమలుపరుస్తామని అన్నారు. నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో సీసీ రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్ స్తంభాలు, శ్మశానవాటికలు, నాలాలను అభివృద్ధి పరుస్తామని అన్నారు. నియోజక వర్గం అభివృద్ధి కోసం రూ.6కోట్లను ప్రస్తుత ఎమ్మెల్యే ఉపయోగించకపోవడంతో నిధులు ప్రభుత్వం వద్ద ఉండిపోయాయని అన్నారు. అభివృద్ధిపై దృష్టి పెట్టని వారిని ఎన్నికల్లో ఓడించాలని అన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి అభివృద్ధికి బాటలు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మర్రి మమతారెడ్డి, కార్పొరేటర్ మురుగేశ్, సర్కిల్ అధ్యక్షుడు జితేందర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ ఆకుల నర్సింగ్‌రావు, నాగకుమారి, దివ్యాంగుల సంఘం అధ్యక్షుడు సుల్తాన్ రమేశ్, జోలీ రమేశ్, పుదారి రాజేష్‌కన్న, తదితరులు పాల్గొన్నారు.



ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి



మల్కాజిగిరిలో బీఆర్ఎస్‌లో చేరుతున్న దివ్యాంగులకు గులాబీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్



కౌకూర్‌లో ప్రచారం చేస్తున్న మర్రి మమతారెడ్డి



వినాయక్‌నగర్ డివిజన్‌లో జరిగిన సమావేశంలో మహిళలకు భరోసా ఇస్తున్న అభ్యర్థి రాజశేఖర్ రెడ్డి

## బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి..



కార్మిక సంఘాల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న అభ్యర్థి రాజశేఖర్‌రెడ్డి

నేరేడ్‌మెట్, నవంబర్ 11: బీఆర్‌టీయూ ఆధ్వర్యంలో శనివారం నేరేడ్‌మెట్ డివిజన్, శ్రీకాలనీలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కార్మిక సంఘాల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, మల్కాజిగిరి ఎమ్మెల్యే అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి, కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు యాదవ్, టీఆర్ఎస్‌కేవీ జిల్లా అధ్యక్షుడు సంబు ప్రభాకర్ పాల్గొన్నారు. ఈసందర్భం గా వారు మాట్లాడుతూ.. ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి అత్యధిక మెజార్టీతో గెలుపు అందించడానికి బీఆర్‌టీయూ శాఖ కష్టంచి పనిచేయాలని అన్నారు. అందరూ సమష్టి కృషితో, సమన్వయంతో ముందుకు సాగుతూ పార్టీ నిర్దేశించిన లక్ష్యాలను, బీఆర్ఎస్ పార్టీ సంక్షేమ పథకాలను, మ్యానిఫెస్టోను ప్రజల వద్దకు చేరేలా పనిచేయాలని మార్గ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆటో యూనియన్ అధ్యక్షుడు వేముల మారయ్య, జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్, బీఆర్‌టీయూ వివిధ శాఖల కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## అల్వాల్ డివిజన్‌లో ప్రచారం ముమ్మరం

మల్కాజిగిరి, అల్వాల్, నవంబర్ 11: మల్కాజిగిరి నియోజక వర్గంలోని అన్ని కాలనీల సంక్షేమ సంఘాలతో కలసి ప్రజల కోసం సేవ చేస్తామని బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి , కార్పొరేటర్లు అన్నారు. శనివారం అల్వాల్, వెంకటాపురం, మచ్చ బొల్లారం డివిజన్‌లలో ప్రచారం నిర్వహించారు. అల్వాల్ డివిజన్‌లో కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డి, వెంకటాపురం డివిజన్‌లో కార్పొరేటర్ సబితాకిశోర్‌లు అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డికి కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్, కార్పొరేటర్ సబితాకిశోర్, నేతలు చింతల శ్రీనివాస్ రెడ్డి, అనిల్‌కిశోర్, నేమూరి శ్రీధర్ గౌడ్, పుదారి రాజేష్‌కన్న, రాజు, జార్జి, యాదగిరి, శ్రీనివాస్, రహుల తదితరులు పాల్గొన్నారు.



వెంకటాపురం డివిజన్‌లో కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఇంటింటికి ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ సబితాకిశోర్